నేడు ప్రజావాణి రద్దు

మేడ్చల్ ప్రతినిధి/వికారాబాద్, జూన్ 1 (ఆంధ్ర జ్యోతి): ప్రతి వారం నిర్వహిస్తున్న ప్రజావాణి సోమ వారం రద్దు చేసినట్లు వికారాబాద్, మేడ్చల్ జిల్లాల కలె క్టర్లు ప్రతీక్ జైన్, గౌతమ్ తెలిపారు. జూన్ 2న తెలం గాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నందున సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు.



విద్యుత్ కాంతుల్లో వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం

నేడు తెలంగాణ అవతరణ దినోత్సవం

అంబరాన్నంటేలా..!

రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు సర్వం సిద్ధం



రంగారెడ్డి కలెక్టరేట్ వద్ద ఏర్పాట్లు



వికారాబాద్ కలెక్టరేట్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్స వాలను నేడు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో అంబరాన్నంటేలా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఉత్సవాల విజయవం తానికి మూడు జిల్లాల కలెక్టర్లు అన్ని శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. కలెక్టరేట్ల ప్రాంగణాలు, వివిధ కార్యాల యాలను పూలు, విద్యుత్ దీపా లతో ముస్తాబు చేశారు. కలెక్టర్ల ఆధ్వర్యంలో వేడుకలు అంబరా న్నంటేలా జరగనున్నాయి.

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- ముస్తాబైన కలెక్టరేట్లు, కార్యాలయాలు
- జాతీయ పతాకం ఎగరవేయనున్న పాలకులు



మేడ్చల్ కలెక్టరేట్ వద్ద ఏర్పాట్లు

వికారాబాద్/మేడ్చల్ జూన్ 1 (ఆంధ్ర జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలు ముస్తాబయ్యాయి. తెలంగాణ ఆవిర్భ వించి పదకొండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, కలెక్టరేట్లు, చౌర స్తాల్లో విద్యుత్ దీపాలతో అందంగా అలంకరిం చారు. ఆవిర్భావ వేడుకల్లో భాగంగా తెలం గాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా పెద్దఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో అధికారికంగా ఉత్సవాలు జరపను న్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక ఇలా అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ వేడుకల్లో పాలుపంచుకోనున్నారు.

రంగారెడ్డి కలెక్టరేట్‌లో వేం నరేందర్‌రెడ్డి

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద కలెక్టర్ ఉదయం 10గంటలకు సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించ నున్నారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తారు. ఉదయం 10:10 గంట లకు జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉదయం 10:15 గంట లకు విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పలు పథకాలకు సంబంధించి ఉదయం 11:15 గంటలకు స్టాల్స్‌లో ప్రదర్శించనున్నారు. 11:30 గంటలకు జాతీయ గీతాలాపన, వందన సమర్పణతో

మిగతా 5వ పేజీలో...

ఆధునికీకరణ పనుల్లో వేగం పెంచాలి

» తాండూరు రైల్వే స్టేషన్‌ను పరిశీలించిన డీఆర్ఎం



పనులను పరిశీలిస్తున్న సికింద్రాబాద్ డీఆర్ఎం భరతేష్ కుమార్ జైన్

తాండూరు, జూన్ 1(ఆంధ్రజ్యోతి): అమృత్ భారత్ కింద తాండూరు రైల్వే స్టేషన్‌లో కొనసాగుతున్న ఆధునీకరణ పనులను దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్(డీఆర్ఎం) భరతేష్ కుమార్ జైన్ పరిశీలించారు. ఆదివారం దక్షిణ మధ్య రైల్వే అధికారులతో కలిసి తని ఖీలు నిర్వహించారు. తాండూరులో జరుగుతున్న ఆధునీకరణ పనుల జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనుల్లో వేగం పెంచాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ కింద తాండూరు రైల్వే స్టేషన్‌లో ఆధునీకరణ పనులు చేపట్టేందుకు రూ.24 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. స్టేషన్‌లో వెయిటింగ్ హాల్, ఎస్క లేటర్, లిఫ్ట్, ప్లాట్‌ఫాం పునరుద్ధరణ పనులను పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత డిసెంబర్ నాటికే పనులు పూర్తి కావాల్సి ఉందని, ఇంకా పనులు కొనసాగుతుండటంతో ప్రయాణికులు ఇబ్బం దులు పడుతున్నట్లు పేర్కొన్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేయా లని ఆదేశించారు. ఆయన వెంట సికింద్రాబాద్ డివిజన్ రైల్వే శాఖ ఉన్న తాధికారులు, తాండూరు రైల్వే శాఖ అధికారులు ఉన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

» చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య



ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

నవాబుపేట, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. ఆదివారం నవా బుపేట మండలంలోని గంగ్యాడ గ్రామంలో నూత నంగా నిర్మిస్తున్న ఇంది రమ్మ ఇళ్లకు కాంగ్రెస్ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి బడుగు, బల హీన వర్గాల సంక్షేమానికి పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

24,634

రాజీవ్ యువ వికాసానికి అర్హులు



నేడు లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత

రూ.401.2 కోట్ల రుణాల పంపిణీకి చర్యలు.. రెండు విడతలుగా సబ్సిడీతో మంజూరు



మేడ్చల్‌లో దరఖాస్తులు పరిశీలిస్తున్న అధికారులు(ఫైల్)

మేడ్చల్ ప్రతినిధి/తాండూరు, జూన్ 1(ఆంధ్రజ్యోతి): నిరుద్యోగు లకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేప ట్టిన రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో 24,634 మంది లబ్ధిదారులు ఎంపి కయ్యారు. జిల్లాలో 66,816 మంది నిరుద్యో గులు రాజీవ్ యువ వికాస పథకం కోసం దరఖాస్తు చేసుకోగా అధికా రులు దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి 24,634 మందిని ఎంపిక చేశారు. పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు నేడు రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రొసీడింగ్స్ అందజేయను న్నారు. ఇందుకోసం ఎంపికైన లబ్ధిదారుల జాబితాను ఇప్పటికే ఇన్ చార్జి మంత్రి అప్రూవల్ కోసం అధికారులు పంపించారు. రాజీవ్ యువ వికాసానికి మొత్తం నాలుగు కేటగిరీల కింద

మిగతా 6వ పేజీలో...



నియోజకవర్గాల వారీగా..

జూన్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు రాయితీ రుణాలను ఎంపిక చేసిన లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లను అందజే స్తారు. నియోజకవర్గ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా ఈ రుణాల పంపిణీ ఉంటుంది. కార్పొరేషన్ల వారీగా నియోజకవర్గాలకు ఇన్‌చార్జి అధికారు లను నియమించనున్నారు.

తాండూరు నియోజకవర్గ లబ్ధిదారుల వివరాలు

మండలం	దరఖాస్తులు
పెద్దేముల్	3,191
యాలాల	2086
బషీరాబాద్	2,106
తాండూరు	2,010
తాండూరు మున్సిపాలిటీ	2,424

కార్పొరేషన్ల ఆధ్వర్యంలో..

రాజీవ్ యువ వికాసం పథకానికి నేటి నుంచి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా ఈ పథ కాన్ని అమలు చేయనున్నారు. ముందుగా రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు రుణాలను మంజూరు చేస్తారు. రెండో విడతలో రూ.2ల క్షల నుంచి రూ.4 లక్షల వరకు అందజేయను న్నారు. ఈ ప్రక్రియ మూడు నెలలపాటు కొనసాగనుంది. జూన్, జూలై, ఆగస్టు వరకు రుణాల పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

రూ.50 వేలకు నో బ్యాంకు

రూ.50వేల రుణం వరకు ఎలాంటి షర తులు లేవు. బ్యాంకు ఆమోదం అవసరం లేదు. డాక్యుమెంట్లు ఉంటే చాలు. ఇంటికి ఒక్కరికి అది కూడా ఐదేళ్ల వరకు పరిమితి పెట్టారు. రూ.లక్ష నుంచి రూ.4లక్షల వరకు బ్యాంకు ఆమోదం తప్పనిసరి. నిబంధనలకు అనుగుణంగా ఉన్న రూ.లక్ష వరకు ఉన్న దరఖాస్తులను సిబిల్ స్కోర్ పరిశీలన, ఆమోదం పొందేందుకు అధికారులు బ్యాంకులకు పంపించారు. లబ్ధిదారుడు ఇది వరకు బ్యాంకు బకాయిలు ఉన్నాయో? లేదో? పరిశీలిస్తారు. సిబిల్ స్కోర్‌ను పరిశీలిస్తారు. అన్ని మెరుగ్గా ఉన్న వారికే రాయితీ రుణా లను బ్యాంకర్లు ఆమోదిస్తారు.

ఐదుగురికి పోలీసు సేవా పతకాలు

వికారాబాద్, జూన్ 1 (ఆంధ్ర జ్యోతి ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఐదుగురు పోలీసు అధికారులు, సిబ్బందికి సేవా పతకాలు ప్రకటిం చింది. ఎ.రమేష్ (ఎస్ఐ-సీసీఎస్), ఎంఏ రషీద్ (ఏఆర్ ఎస్ఐ), జి.బు చ్చప్ప (ఏఆర్ ఎస్ఐ), వి.లక్ష్మణ్ (ఏఎస్ఐ-సీసీఎస్), టి.రాజు (హెడ్ కానిస్టేబుల్ - పోలీస్ కంట్రోల్ రూం)లకు ప్రభుత్వం పోలీసు సేవా పతకాలు ప్రకటించింది.



ఇంక్రిమెంట్ మంజూరు చేయాలి

కొడంగల్ రూరల్, జూన్ 1(ఆంధ్ర జ్యోతి): ప్రభుత్వ జూనియర్ కళాశా లల నూతన అధ్యాపకులకు రెండో వార్షిక ఇంక్రిమెంట్‌ను మంజూరు చేయాలని కోరుతూ అధ్యాపకులు ఆదివారం హైదరాబాద్‌లోని కాచి గూడ స్పాట్ వాల్యుయేషన్ కేంద్రం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రభుత్వ జూనియర్ కళాశా లల్లో 20 ఏళ్లకు పైగా పని చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను జీవో 16 ప్రకారం క్రమబద్ధీకరించారని తెలి పారు. 3 మే 2023 నుంచి దాదాపు 3200 మంది రెగ్యులర్ అధ్యాపకు లుగా విధులు నిర్వహిస్తూ మొదటి వార్షిక ఇంక్రిమెంట్ తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా రెండో ఇంక్రి మెంట్ జారీ చేయాలని కోరారు.

అక్రమ మైనింగ్‌పై దాడులు

ఎనిమిది మందిపై కేసు నమోదు



దిర్సంపల్లిలో సీజ్ చేసిన ఎక్స్‌కవేటర్లు

పరిగి/దోమ, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): అనుమ తులకు మించి అక్రమ మైనింగ్ చేస్తున్న శ్రీ సా యికృష్ణ క్రషర్స్‌పై తాండూర్ మైనింగ్ ఏడీ సత్య నారాయణ ఆధ్వర్యంలో దోమ రెవెన్యూ, పోలీసు అధికారులు శనివారం రాత్రి దాడులు చేశారు. మూడు హిటాచీలు, ఒక డోజర్‌ను సీజ్ చేశారు. మండలంలోని దిర్సంపల్లిలో సర్వే నం.173 ప్రభు త్వ భూమిలో పదెకరాలు నాగిరెడ్డి పేరుపై మై నింగ్ లీజు కొనసాగుతోంది. అక్రమ మైనింగ్ ని ర్వహిస్తుండటంతో అటుగా రోడ్డుపై వెళ్లే ప్రయా ణికులు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఫి ర్యాదు రావడంతో అధికారులు విచారణ చేపట్టా రు. ఇచ్చిన లీజు కంటే ఎకరా ఒక గుంట ప్రభు త్వ భూమిలో అక్రమ మైనింగ్ జరుగుతున్నదని గుర్తించారు. అనుమతులకు మించి కోట్లాది రూ పాయల విలువ గల ప్రభుత్వ భూమిలో మైనిం గ్ జరపడంతోపాటు ఆ భూమిని మట్టితో నింపే ప్రయత్నం కూడా చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి నాలుగు వాహనాలను సీజ్ చేసినట్లు తె లిపారు. అక్రమ మైనింగ్ జరిపిన లీజ్ నిర్వాహ కుడు నాగిరెడ్డితోపాటు మరో ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై ఆ నంద్ కుమార్ తెలిపారు. అనెగోని శ్రీశైలం అలియాస్ సురేష్, మాచట సుజీత్‌కుమార్, ఎంగి అజాజ్, ప్రకాశ్‌కుమార్, కాలికుర్ద సురేష్‌సింగ్, కావలి రామకృష్ణలను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కె.నాగిరెడ్డి, జీవన్‌లను త్వరలోనే అరెస్ట్ చేస్తామని, వీరి ఆచూకీ కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశామని తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ నర్సింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



ధాన్యం.. దయనీయం

కొనుగోలులో జాప్యం..

- అన్నదాతల అవస్థలు
- కేంద్రాల్లో పేరుకుపోతున్న వడ్ల నిల్వలు

5

సాఫీగా రిజిస్ట్రేషన్

- 15 నిమిషాల్లో ప్రక్రియ పూర్తి
- నేటి నుంచి స్లాట్ బుకింగ్స్

5



ధర్నా చేస్తున్న ప్రతాప్‌సింగారం గ్రామస్తులు

డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలి

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 1(ఆంధ్ర జ్యోతి): అర్హులదరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు పంపిణీ చేయాలని ప్రతాప్‌సింగారం మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు వంగూరి శివశంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం పోచారం మున్సిపాలిటీ ప్రతాప్‌సింగారంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లను స్థానికులకు ఇవ్వా లని గ్రామస్తులతో కలసి స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జీహెచ్ఎంసీ నిధులతో నిర్మించిన రెండు వేల ఇళ్లలో గ్రామస్తుల కోసం నిర్మించిన 90 ఇళ్లను వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి ధర్నాలో పాల్గొని అధికార పార్టీకి వ్యతిరే కంగా నినాదాలు చేశారు. స్థానికుల కోటా ఇచ్చిన తర్వాతే మిగతా వారికి ఇళ్లు కేటా యించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సముదాయించి అందరిని అక్కడి నుంచి పంపించారు.

మార్పునకు వంద రోజులు

- మున్సిపాలిటీల్లో 100డేస్ యాక్షన్ ప్లాన్
- 50 అంశాలపై కార్యాచరణ
- నేటి నుంచి విభాగాల వారీగా ప్రోగ్రాం

తాండూరు, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): 'ఒక మార్పు - అభివృద్ధికి మలుపు' అనే నినాదంతో వంద రోజుల ప్రోగ్రాంను మున్సిపాలిటీల్లో అమలు చేస్తున్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈకార్యక్రమానికి నేటి నుంచి (సోమవారం) శ్రీకారం చుడుతున్నారు. మున్సిపాలిటీల్లో సమస్యలను పరిష్కరించే దిశగా ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా మున్సిపల్ స్థాయిలో కార్యాచరణ రూపొందించుకొని అమలుచేయాలని మున్సిపల్ అడ్మిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ టీకే. శ్రీదేవి కమిషనర్‌ను ఆదేశించారు. 100డేస్ యాక్షన్ ప్లాన్‌ను మున్సిపల్ అధికారులు సిద్ధం చేశారు. వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో 50అంశాల ప్రాతిపదికన చేపట్టనున్నారు. శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో మురుగుకాల్వల శుభ్రత, హెల్త్ క్యాంపులు, అంటు వ్యాధులపై ప్రచారం, నాలాల క్లీనింగ్ చేపడుతారు. ఇంకుడు గుంతల నిర్మాణం, పిచ్చిమొక్కల తొలగింపు, పాడైన అంతర్గత రోడ్లకు మరమ్మతులు, తాగునీటి ట్యాంకుల శుభ్రత, దోమల నివారణకు ఫాగింగ్, తడి, పొడి చెత్త సేకరణ, శిథిలావస్థలో భవనాల గుర్తింపు, రెవెన్యూ విభాగం ఆధ్వర్యంలో అసెస్‌మెంట్స్, భవన్ సర్వే, మోటేషన్, కమర్షియల్ భవనాల్లో ట్రేడ్ లైసెన్స్‌లు లేని వాటికి గుర్తింపు చేపడుతారు. నల్లాలను ఆన్‌లైన్ ప్రక్రియ చేపడుతారు. పొదుపు సంఘాలకు రుణాలు, స్కూల్ బిల్డింగ్‌లు, అంగన్‌వాడీలు, కమ్యూనిటీ హాళ్లలో పారిశుధ్యం, తాగునీటి ట్యాంకులక్లోరినేషన్, శుభ్రత వంటి కార్యక్రమాలు చేపడుతారు. వాల్ పెయింటింగ్, జంక్షన్ల అభివృద్ధి, వన మహోత్సవం, మెప్మా ఆధ్వర్యంలో ఇంటింటా తడి, పొడి చెత్త వేరు చేయడం, ర్యాలీలు నిర్వహించడం, స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన ఫుడ్, స్ట్రీట్ వెండర్ తయారు చేసే ఫుడ్‌లతో ఫెస్టివల్ నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపడుతారు.


జూన్ 2న ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం సెప్టెంబర్ 10వ తేది వరకు చేపడుతారు. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున మున్సిపాలిటీల్లో చేపట్టనున్నారు. అన్ని వర్గాల ప్రజలను ఈకార్యక్రమంలో భాగస్వాములు చేయనున్నారు.





















విద్యార్థులను సన్మానించిన వీరశైవ సమాజం సభ్యులు

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

వికారాబాద్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని జగద్ జ్యోతి బసవేశ్వర విద్యాసంస్థ అధ్యక్షుడు బస్వరాజ్ పటేల్ అన్నారు. వికారాబాద్‌లోని శ్రీజగద్ జ్యోతి బసవేశ్వర విద్యాసంస్థ శ్రీ వీరశైవ యువదళ్ వికారాబాద్ ఆధ్వర్యంలో పదోతరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఆదివారం ప్రతిభా పురస్కారాలు అందజేసి మాట్లాడారు. నేటి తరం విద్యార్థులు బాగా చదివి సమాజంలో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. మాజీ బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ పదో తరగతిలో 500లకు పైగా మార్కులు సాధించడం గొప్పవిషయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు అప్ప విజయ్‌కుమార్, విద్యాసాగర్, బిచ్చప్ప, వీరకాంతం, విశ్వపంతులు, కోటిలింగం, వసంత్, అమర్, భాను, సుధీర్ పటేల్, రాజేశ్, బసవేశ్వర్, శంకర్, సంతోష్ పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



బీజేపీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న కిషన్‌రెడ్డి

కడ్తాల్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చిన్న వేములోనిబావి తండాకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఎస్‌టీసీ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. హైదరాబాద్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో వారు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి బీజేపీ కండువాలుకప్పి వారికి పార్టీలోకి స్వాగతించారు. పార్టీలో చేరిన వారిలో నాయకులు దేపావత్ రవినాయక్, వినోద్ నాయక్, అఖిల్ ఉన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్‌రావు, కడ్తాల మండలాధ్యక్షుడు దోనాదుల మహేశ్, బాణావత్ సాయిలాల్ నాయక్, శంకర్‌నాయక్, రెడ్యనాయక్, శ్రీశైలంగౌడ్, నింగ్యారి యాదగిరి, రాందాస్ , కుమార్, శ్రీను, విక్రాంత్, వెంకటేశ్ గౌడ్, లక్ష్మణ్ నాయక్, జంగయ్య పాల్గొన్నారు.

అభివృద్ధిలో కడ్తాలను ఆదర్శంగా నిలుపుతాం

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఎమ్మెల్యే కసిరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కడ్తాల్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): ఫోర్త్ సిటీకి చేరువలో ఉన్న కడ్తాల మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శంగా నిలుపుతామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు. ఈ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పనకు కార్యాచరణ రూపొందించి అమలు చేస్తుందన్నారు. కడ్తాల మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, మండల పరిషత్ అసంపూర్తి భవన నిర్మాణాన్ని పూర్తి చేయించి వినియోగంలోకి తేవాలని, 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, 108 అంబులెన్స్, ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయించాలని, మహిళా సమాఖ్యకు భవనం నిర్మించాలని నాయకులు ఈ సందర్భంగా ఆయనను కోరారు. ఈమేరకు ఆమనగల్లు ఏఎంసీ చైర్‌పర్సన్ యాట గీతా నర్సింహ, పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డిలు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, నాయకులు సురేందర్ రెడ్డి, కానుగుల దశరథం, తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణకు పెద్దపీట

- టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



చెక్కులు అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

ఆమనగల్లు, జూన్ 1(ఆంధ్రజ్యోతి): ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని టాస్క్ సీవోవో, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు కల్పించి మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆమనగల్లు, కల్వకుర్తి, వెల్దండ మండలాలకు చెందిన 22 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.6.66 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆమనగల్లులోని ఆయన కార్యాలయంలో ఆదివారం లబ్ధిదారులకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పంతులునాయక్, నరేందర్‌గౌడ్, వెంకట్ నాయక్, శ్రీను నాయక్, కొండల్ యాదవ్, లక్ష్మణ్, తరుణ్, స్వామి, కృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు మరమ్మతులు

చౌదరిగూడ, జూన్ 1(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రధాన రహదారి మధ్యలో సీసీ రోడ్డుపై గుంత ఏర్పడింది. దాంతో కాంట్రాక్టర్ రాజు సీసీ వేసి గుంతను పూడ్చివేశాడు. జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో నడిరోడ్డులో గుంత.. ప్రయాణికుల చింత అనే శీర్షికన 27న 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైంది. ఈమేరకు స్పందించిన కాంట్రాక్టర్ పలువురు నాయకులు రోడ్డు మధ్యలో ఉన్న గుంతను ఆదివారం సీసీ వేసి పూడ్చి వేశారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



సీసీరోడ్డు మధ్యలో గుంతను పూడ్చుతున్న కాంట్రాక్టర్



నకిలీ విత్తనాలను పట్టుకున్న అధికారులు

నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

ఇద్దరు నిందితుల అరెస్టు

షాద్‌నగర్ రూరల్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్న ఇద్దరిని పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. వారి నుంచి రూ.7.5 లక్షల విలువైన నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకున్నామని షాద్‌నగర్ ఇన్‌చార్జి ఏడీఏ నిషాంత్‌కుమార్ తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన వీర వసంతరావు, జంపాని నాగేశ్వర్‌రావు వికారాబాద్ జిల్లా పరిగిలో నివాసముంటున్నారు. వారు వికారాబాద్ జిల్లా దామచెర్లలో పొలం లీజుకు తీసుకుని నిషేధిత పత్తి విత్తనాలను సాగు చేస్తున్నారు. అంతేకాకుండా వాటిని పక్క రైతులకు కూడా అమ్ముతున్నారు. ఈ నకిలీ విత్తనాలను షాద్‌నగర్ శివారులో పరిగి రోడ్డు పక్కన ముగ్గురు రైతులకు విక్రయిస్తుండగా ఎస్‌వోటీ, షాద్‌నగర్ పోలీసులు పట్టుకున్నారు. నిందితుల నుంచి 300కిలోల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నామని, వాటి విలువ రూ.7.5లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు.

మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

కేశంపేట, జూన్ 1(ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడాన్ని హర్షిస్తూ ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి బీజేనపీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. కేశంపేట మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మోదీ చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మోటే శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 14 పంటలకు మద్దతు ధర ప్రకటించడం అభినందనీయమన్నారు. సకాలంలో కిసాన్ సమ్మాన్ నిధి సాయం రైతులకు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షురాలు రొల్లు రాధిక, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శేఖర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు విఠల్‌గౌడ్, రఘు రాములుగౌడ్, మహేష్, నరేందర్ రెడ్డి, శ్రీను, దర్శన్, కృష్ణయ్య, యాదయ్య, కృష్ణ, సీల్వేరు లింగయ్య, గోపాల్ తదిరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు బోనాలు

యాచారం, జూన్ 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్కీజ్‌గూడలో ఆదివారం ఎల్లమ్మ, మార్కమ్మ అమ్మవార్ల ఉత్సవాలు కనుల పండువగా నిర్వహించారు. వేదపండితుల ఆధ్వర్యంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాదులు నిర్వహించారు. గ్రామస్థులు పూజలు చేసి బోనం సమర్పించారు. కాగా, వడ్డెరలు అమ్మవార్ల ఉత్సవాలను నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేష్, బీఆర్ఎస్ యాచారం మండల ప్రధాన కార్యదర్శి పి.బాషా ప్రత్యేక పూజలు చేశారు.

ఘనంగా లక్ష్మీవేంకటేశ్వర స్వామి కల్యాణం

చేవెళ్ల : మండల పరిధిలోని తంగడ్‌పల్లి గ్రామంలో శ్రీ దశాఅవతార సహిత లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి కల్యాణోత్సవం శనివారం రాత్రి కనుల పండుగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య కల్యాణం జరిపించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం స్వామివారిని పల్లకీలో ఉంచి వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. గ్రామం గోవింద నామస్మరణతో మార్మోగింది. ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

కందుకూరు, జూన్ 1(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ కార్మికులకు సంబంధించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి, కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని రాచులూరు గ్రామంలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం రూ.26వేలతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం, ప్రమాద బీమా కింద రూ.10లక్షలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటేలా..

(మూడో పేజీ తరువాయి)

వేడుకలు ముగియనున్నాయి. ఉదయం 11.45 గంటలకు తేనేటి విందు ఏర్పాటు చేశారు.

వికారాబాద్‌లో స్పీకర్ ప్రసాద్‌కుమార్

వికారాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించనున్న జిల్లా స్థాయి వేడుకల్లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతుండగా, ముందుగా పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించనున్నారు. అనంతరం కలెక్టరేట్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడనున్నారు. అనంతరం అమరుల కుటుంబాలకు సన్మానం, సాంస్కృతిక కార్యక్రమాలు, గ్రామ పాలన అధికారుల నియామక ఉత్తర్వులు అందించి జిల్లా అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించనున్నారు. అదేవిధంగా మున్సిపల్, జడ్పీ కార్యాలయం, గ్రంథాలయం, కోర్టు, ఎస్పీ కార్యాలయంతోపాటు ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం తెలంగాణ అవతరణ వేడుకలు నిర్వహించేందుకు అధికారులు అన్ని సిద్ధం చేశారు.



మేడ్చల్ కలెక్టరేట్ ఆవరణలో..



రంగారెడ్డి కలెక్టరేట్ వద్ద..

మేడ్చల్‌లో పట్నం మహేందర్‌రెడ్డి

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కలెక్టరేట్‌ను రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి ఉదయం 9 గంటలకు కలెక్టరేట్‌లో జాతీయ జెండా ఆవిష్కరిస్తారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించి ప్రసంగించనున్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే గీతాలపన, లబ్ధిదారులకు ముఖ్య అతిథి చేతులమీదుగా కుట్టు మిషన్లు, రాజీవ్ యువ వికాస మంజూరు పత్రాలు, క్రీడల్లో ప్రతిభ కనబర్చిన వారికి అవార్డులు, జిల్లాలో పదో తరగతి ఉత్తీర్ణతలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసాపత్రాలు, రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ధాన్యం.. దయనీయం

కొనుగోళ్లలో జాప్యం.. అన్నదాతల అవస్థలు

- కేంద్రాల్లో పేరుకుపోతున్న ధాన్యం నిల్వలు
- కురుస్తున్న వర్షాలు.. ఆందోళనలో రైతులు

బషీరాబాద్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంతో అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నాడు. ధాన్యం అమ్ముకునేందుకు రోజుల తరబడి ఎదురుచూడాల్సిన దయనీయ పరిస్థితి ఎదుర్కొంటున్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించి రోజులు గడుస్తున్నా సమయానికి తూకం వేసేందుకు హమాలీలు కరువయ్యారు. తీరా వారు వచ్చినా కురుస్తున్న వర్షాలతో కొనుగోళ్లలో జాప్యం జరుగుతోంది. ఇప్పటికే కురిసిన వర్షాలకు కొనుగ్లోఉ కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయింది. కుప్పల కింద నీరు చేరి మొలకలు రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సమయానికి లారీలు రాక తూకం వేసిన ధాన్యం కేంద్రాల్లో పేరకుపోతుండటంతో నిర్వాహకులు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

అదనపు దోపిడీ

మిల్లర్లు తాలు పేరుతో బస్తాకు రెండు కిలోల వరకు ఎక్కువ తూకం వేస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. తేమశాతం లేదని, ధాన్యం ముక్కిపోయి వస్తుందని లారీలను వెనక్కి పంపిస్తున్నారని నిర్వాహకులు వాపోతున్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు, నిర్వాహకుల మధ్య నిత్యం గొడవలు జరుగుతున్నాయి. ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు, రైసు మిల్లర్ల విషయమై శుక్రవారం నవాంద్గీ సొసైటీ చైర్మన్ ఎ.వెంకట్‌రారెండ్డి, ఏఎంసీ చైర్మన్ జి.మాధవరెడ్డి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిసి విన్నవించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు కలగకుండా చూస్తానని, మిల్లర్లతో మట్లాడి రైతుల ధాన్యం కొంటామని చెప్పినట్లు వారు పేర్కొన్నారు.



మైల్వార్ వద్ద రోడ్డుపై తూకాలు జరుగక ధాన్యం నిల్వలు

30 వేలకు పైగా ధాన్యం నిల్వలు

మండలంలోని మైల్వార్, దామర్‌చెడ్, నవాంద్గీ, నవాల్గలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో, శీంపూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేపట్టారు. ఆయా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు జరుగుతున్నా నేటికి 30 వేలకు పైగా ధాన్యం బస్తాలు నిల్వ ఉన్నాయని నిర్వాహకులు చెబుతున్నారు. ఓ పక్క వర్షాలు కురుస్తుండటంతో ధాన్యాన్ని కాపాడుకోలేక రైతులు పడారని పాట్లు పడుతున్నారు. అయితే రైసు మిల్లులు ధాన్యంతో నిండిపోయాయని, ధాన్యం తీసుకోలేమని మిల్లర్లు చేతులెత్తేస్తున్నారని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాండూరు ప్రాంతంలో బాయిల్డ్ రైస్ మిల్లులు రెండు ఉండటంతో స్టాక్ పేరుకుపోయిందని సమాచారం. ఈ క్రమంలో సంగారెడ్డిలోని రైసు మిల్లులకు ధాన్యం పంపిస్తున్నట్లు కేంద్రాల నిర్వాహకులు చెబుతున్నారు.

ఆలస్యం చేస్తున్నారు



నాకు ఐదెకరాల పొలం ఉంది. 25 రోజుల కిందట వరి కోసి ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చాను. ఇప్పటివరకు తూకం వేయలేదు. హమాలీలు రాలేదని ప్రారంభంలో ఆలస్యం చేశారు. తేమశాతం సరిగా ఉన్నా తూకాలు వేయడంలేదు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు.

- కుర్వ శివప్ప, రైతు మైల్వార్

ఎప్పుడు కొంటారో..



నాకున్న రెండెకరాల్లో వరి పండించి ధాన్యాన్ని కొనుగోలు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చాను. కొనుగోళ్లలో జాప్యం జరుగుతుండడంతో రోజూ ధాన్యాన్ని ఆరాబెట్టి, కుప్పలు కడుతున్నాము. ఇప్పటికైనా వడ్లు కొనుగోలు చేయాలి. వర్షాలకు వడ్లు తడుస్తాయేమోనని నిద్ర పట్టడంలేదు.

- నర్సమ్మ, రైతు, మైల్వార్

ఇందిరమ్మ కమిటీల్లో బీఆర్ఎస్ నాయకులా?

శంషాబాద్ రూరల్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ కమిటీల్లో బీఆర్ఎస్ నాయకులకు చోటు ఎలా కల్పిస్తారని మున్సిపల్ పరిధిలోని తొండుపల్లి కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. ఈమేరకు ఆదివారం తొండుపల్లిలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన మాజీ కౌన్సిలర్ రాణి, కుమారుడు ప్రవీణ్‌గౌడ్ పెత్తనమేంటని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఉపాధ్యక్షుడు బాత్కు నర్సింహ యాదవ్ ప్రశ్నించారు. సీనియర్ నాయకులుగా ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడ్డా మాకు కమిటీలో చోటు కల్పించడం లేదు కానీ, నిన్న మొన్న కాంగ్రెస్‌లోకి వచ్చి వారికి ఇందిరమ్మ కమిటీలో చోటు కల్పించడం మంచి పద్ధతి కాదన్నారు. మంద రవి అనే వ్యక్తి ఇప్పటికీ బీఆర్ఎస్‌లో ఉన్నాడని.. ఆయనకు కమిటీలో ఎలా చోటు కల్పిస్తారని ప్రశ్నించారు. ఇందిరమ్మ కమిటీలో పాత కాంగ్రెస్ నాయకులకు చోటు కల్పించాలని కోరారు. పాత, కొత్త నాయకులను కలుపుకొని పోవాలని సూచించారు. ప్రవీణ్‌గౌడ్ ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీలో చేరలేదని, కమిటీలో చోటు కల్పించారని విమర్శించారు. గత ఎన్నికల్లో మేము ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చాం.. ఇప్పుడు పార్టీలో లేనివారు వచ్చి వారు చెప్పిన వాళ్లకే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని కాలనీ వాసులకు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పెద్దల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.పరమేష్, 10వ వార్డు అధ్యక్షుడు తుప్పర అశోక్, నర్సింహ, ఖదీర్, టి.నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



చేగుర్‌లో క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్, శివశంకర్‌గౌడ్

కాంగ్రెస్ పాలనలో పేదలకు న్యాయం

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, జూన్ 1(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు న్యాయం జరుగుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం నందిగామ మండలంలోని వెంకమ్మగూడ, చేగుర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలసి భూమిపూజ చేసి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామన్నారు. గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు కనీసం ఒక్క ఇళ్లు కూడా నిర్మించలేదని అన్నారు. కార్యక్రమాల్లో నాయకులు జంగ నర్సింలు, శివశంకర్‌గౌడ్, సాములయ్య, వీరేందర్, మంకాల శ్రీశైలం, ఆవుల శివ, గుండాల వేణు, మీసేవ నర్సింలు పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో రాణించాలి

గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండల పరిధిలోని చేగుర్‌లో మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న చేగుర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే శంకర్, శివశంకర్‌గౌడ్ ప్రారంభించారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న శివశంకర్‌గౌడ్‌ను ఆయన అభినందించారు. నాయకులు జంగ నర్సింహ, శేఖర్‌రెడ్డి, కొమ్ము కృష్ణ, కుమార్‌గౌడ్, చంద్రపాల్‌రెడ్డి, కావలి కృష్ణ, శ్రీశైలం, సాములయ్య, శివ, కుమార్, సురేష్, శేఖర్ పాల్గొన్నారు.

సాఫీగా రిజిస్ట్రేషన్

- 15 నిమిషాల్లో ప్రక్రియ పూర్తి
- నేటి నుంచి స్లాట్ బుకింగ్స్
- అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు



మేడ్చల్ ప్రతినిధి, జూన్ 1(ఆంధ్రజ్యోతి): సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నేటి నుంచి స్లాట్ బుకింగ్ విధానం తప్పనిసరి కానుంది. రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలులోకి తీసుకువచ్చింది. గత నెల 10వ తేదీన రాష్ట్రంలో 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ప్రారంభించారు. జిల్లాలో మొదటి దశలో మూడు కార్యాలయాల్లో, రెండో దశలో ఐదు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ విధానాన్ని ప్రవేశపెట్టారు. జిల్లాలో మొత్తం 12 కార్యాలయాలుండగా ఇప్పటివరకు ఎనిమిది కార్యాలయాల్లో స్లాట్ విధానం ప్రారంభమైంది. మిగిలిన నాలుగు కార్యాలయాల్లో కూడా నేటి నుంచి ప్రారంభం కానుంది.

గ్రూపు రిజిస్ట్రేషన్లకు వెసులుబాటు

స్లాట్ బుకింగ్ విధానంలో బిల్డర్లకు గ్రూపు రిజిస్ట్రేషన్ వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. బిల్డర్ కోసం ప్రత్యేకంగా ఒక మాడ్యుల్‌ను రూపొందించారు. రిజిస్ట్రేషన్ చేసుకునే వారు వెబ్‌సైట్‌లో తప్పులు లేకుండా డాటాను ఎంట్రీ చేయాలి. స్లాట్ బుకింగ్ విధానంతో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ త్వరగా పూర్తవుతుంది. ఎక్కువ సేపు కార్యాలయాల్లో వేచి చూడాల్సిన అవసరం ఉండదు.

- అశోక్, జిల్లా రిజిస్ట్రార్

రోజుకు 50 స్లాట్స్

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు ఉంటారు. ఈ లెక్కన ప్రతి రోజు వంద డాక్యుమెంట్ల వరకు స్లాట్ బుకింగ్‌కు అవకాశం ఉంటుంది. అయితే రోజూ 50 స్లాట్స్ వరకు కేటాయిస్తారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేసేందుకు ఈ విధానం ఉపయోగపడుతుంది. స్లాట్ బుక్ చేసుకుని కార్యాలయాలకు వెళ్తే 15 నిముషాల్లో ప్రక్రియ పూర్తవుతుంది. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్స్‌లో స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చు.

అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యం

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల/మొయినాబాద్ రూరల్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ముడిమ్యాల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం రాష్ట్రంలోని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు. ముడిమ్యాల్ గ్రామంలో మొదటి విడతలో 18 మందికి ఇళ్లు మంజూరు చేశామన్నారు. పార్టీలకతీతంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చింపుల సత్యనారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనే ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ రాములు, మాజీ సర్పంచ్‌లు పి.ప్రభాకర్, శైలజా ఆగిరెడ్డి, మధుసూన్‌గుప్తా, వెంకటేశంగుప్తా, స్వరూప, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, కృష్ణారెడ్డి, రాములు, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జనార్దన్ పాల్గొన్నారు. అలాగే మొయినాబాద్ మండల పరిధిలోని మేడిపల్లి, వీరన్నపేట, హిమాయత్ నగర్, అమ్డాపూర్ గ్రామాల్లో నిర్మించబోయే ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డిలు భూమిపూజ చేసి ప్రొసీడింగ్స్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదోడి సొంతింటి కలలు సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్, మేనేజర్ జమీల్, పీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్, కాలె శ్రీకాంత్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, ఎల్గపల్లి శ్రీనివాస్ యాదవ్, నరేష్ ముదిరాజ్, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటేష్, సంధ్య, పాల్గొన్నారు.



చేవెళ్ల : ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

హామీల అమలే లక్ష్యం

కందుకూరు : ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు బొక్క సంజీవరెడ్డి, ఎస్ శేఖర్‌గౌడ్, ఎండీ ఖదీర్, బుక్క పాండురంగారెడ్డిలు తెలిపారు. మండలంలోని కొత్తగూడ, పులిమామిడి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో కుమ్మరి కృష్ణయ్య, బొక్క దేవేందర్‌రెడ్డి, బొక్క నరేందర్‌రెడ్డి, బొక్క దామోదర్‌రెడ్డి, ఎం.రమేష్, బుక్క మహేందర్‌రెడ్డి, పి.రవీందర్, పి.మహేశ్, రవి, సామేల్, తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ఇటుకలతో దాడి.. వ్యక్తికి తీవ్ర గాయాలు

కీసర, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): వ్యక్తిని ఇటుకతో దాడి చేయడంతో అతడికి తీవ్రగాయాలయ్యాయి. కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కీసర గ్రామానికి చెందిన కర్రె గణేష్(39)గత కొంత కాలంగా తన కారును గడిమైసమ్మ గుడి వద్ద పార్కింగ్ చేస్తున్నాడు. ఆదివారం కారుపై గీతలు, అసభ్యపదాలు రాయడాన్ని గణేష్ గమనించాడు. దీంతో గణేష్ గీతలు గీసిన కుంటోళ్ల సత్యనారాయణ, కుంటోళ్ల తరుణ్‌లను ఎందుకు రాశారని అని ప్రశ్నించాడు. దీంతో ఇరువురూ రెచ్చిపోయి గణేష్‌ను చేతికి అందిన వస్తువులతో దాడిచేశారు. అంతే కాకుండా దుర్భాషలాడుతూ ఇటుకలతో దాడిచేయగా గణేష్ తలకు తీవ్రగాయాలయ్యాయి. దీంతో కుటుంబసభ్యులు గణేష్‌ను ఘట్‌కేసర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు దాడికి కారణమైన కుంటోళ్ల సత్యనారాయణ, తరుణ్‌లపై కీసర పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

సంక్షేమ సందడి

- నేడు కొత్త పథకాలకు శ్రీకారం
- పట్టణాలు , గ్రామాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు
- గ్రామాలకు జీపీవోలు

తాండూరు, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకుంది. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పథకాలను ప్రవేశపెట్టింది. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్త పథకాలకు శ్రీకారం చుడుతుంది. సంక్షేమం, అభివృద్ధిపేరిట ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టణాలు, గ్రామాల బాట పట్టనున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించడంతో పాటు చేపట్టబోయే పథకాలను ప్రజలకు వివరించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహిస్తారనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో నేటి నుంచి కొత్తగా చేపట్టే పథకాలకు ప్రాధాన్యత సంతరించుకుంది. వరుసగా కొత్త స్కీంలు, ప్రోగ్రాంలు చేపట్టాలని కాంగ్రెస్ సర్కారు నిర్ణయించింది. ఇందులో భాగంగా సోమవారం(నేడు) మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకు యువవికాసం కింద రాజీవ్ యువ వికాసం పేరుతో నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు, రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుడుతారు. భూభారతి పూర్తి స్థాయిలో అమలులో భాగంగా ఈనెల 3వ తేదీ నుంచి గ్రామస్థాయిలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నారు. గ్రామస్థాయిలో మళ్లీ రెవెన్యూ వ్యవస్థకు జీవం పోస్తూ గ్రామపాలన అధికారులను(జీపీవోలు) నియమిస్తూ ఉత్తర్వులు అందజేయనున్నారు.



పెండింగ్‌లో ఉన్న రైతు భరోసా నిధులనూ చెల్లించనున్నారు. ముందుగా రాజీవ్ యువ వికాసం కింద రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు మాత్రం సబ్సిడీ లేని రుణాలను కార్పొరేషన్ల ద్వారా అందించి యువతను ఆకట్టుకునేలా చేస్తున్నారు. భూభారతి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు గానూ గ్రామస్థాయిలో జీపీవోలను నియమించడమే కాకుండా సాదా బైనామాలను అమలు చేయనున్నారు. ఎమ్మెల్యేలు వివిధ స్థాయిలో ఉన్న ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు చేయనున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో మూడింటిని అమలు చేస్తోంది.

శతాధిక వృద్ధురాలికి పాదపూజ


శ్యామలమ్మకు పాదపూజ చేస్తున్న కుటుంబసభ్యులు

పరిగి, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): శతాధిక వృద్ధురాలికి ఘనంగా పాదపూజ చేశారు. మండలంలోని మాదారం గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు కోట శ్యామలమ్మకు కొడుకులు, కోడళ్లు, మనుమళ్లు, మనుమరాళ్లు కలిసి పరిగిలో టీటీడీ కల్యాణ మండపంలో ఆదివారం కోట శ్యామలమ్మకు పాదపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం కుటుంబసభ్యులు, వారసత్వ బంధువులు, ఇతరులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కన్నతల్లికి పాదపూజ నిర్వహించిన కొడుకులు కోట జ్ఞానేశ్వర్, నాగరాజు, ప్రసాద్, శ్రీశైలంలను స్థానికులు అభినందించారు.

పెళ్లి బరాత్‌లో దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి


బెల్కటూర్‌లో మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

తాండూరు రూరల్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): దళిత యువకుడి పెళ్లి బరాత్‌ను అడ్డుకుని దాడి చేసినవారిని వెంటనే అరెస్టు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.వెంకటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. వారు ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ మే 18వ తేదీన రాత్రి తాండూరు మండలం బెల్కటూర్‌కు చెందిన దళిత యువకుడు వినయ్ కుమార్ పెళ్లి బరాత్ జరుగుతుండగా, కొందరు వచ్చి బరాత్‌ను అడ్డుకుంటూ తక్కువ కులస్తులైన మీరు అగ్రకులస్తుల వాడలోకి ఎలా వస్తారంటూ వారిపై దాడి చేశారని అన్నారు. కులం పేరుతో దూషిస్తూ దళితులను తీవ్ర మనోవేదనకు గు చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు ఉన్నతాధికారులు స్పందించి దళితులపై దాడిచేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జె.నరేష్, మాణెప్ప, వెంకటేష్, వినయ్ కుమార్, జె.వెంకటేష్ నవీన్ కుమార్, ఎం.అశోక్, ఎం. నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

ఆవులు, లేగదూడల తరలింపుపై నిఘా

- తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి

ఫేస్ టు ఫేస్



తాండూరు, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 7న జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులు, లేగ దూడల తరలింపుపై నిఘా పెట్టినట్లు తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి వెల్లడించారు. అనుమతులు ఉంటేనే ఆవులు, లేగ దూడలను తరలించాలని, లేదంటే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని డీఎస్పీ చెప్పారు. ఆయన ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. బక్రీద్ పండుగ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

ఆంధ్రజ్యోతి: ఎన్ని చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు.?

డీఎస్పీ: తాండూరు పరిధిలో మొత్తం ఐదు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశాం. కోత్లాపూర్, కందనెల్లి, కరన్‌కోట్, మైల్వార్, లక్ష్మీనారాయణపూర్‌లో ఆవులు, లేగదూడలు అక్రమంగా తరలించకుండా నిఘా పెట్టాం.

ఆంధ్రజ్యోతి: ఏమైనా కేసులు నమోదయ్యాయా?

డీఎస్పీ: ఇప్పటి వరకు కరన్‌కోట్ చెక్‌పోస్ట్ వద్ద ఒక కేసు నమోదు చేశాం. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు.

ఆంధ్రజ్యోతి: పశువులను తరలించే వారికి మీరిచ్చే సూచనలు?

డీఎస్పీ: ఆవులు, దూడలను ఎవరైనా, రైతులు కానీ తరలిస్తే అనుమతి పత్రాలను కచ్చితంగా కలిగి ఉండాలి. కొనుగోలుదారులు కూడా అధికారుల నుంచి ధ్రువీకరణ పత్రాన్ని పొందాలి.

ఆంధ్రజ్యోతి: పట్టుబడితే ఎవరికి తెలపాలి?

డీఎస్పీ: గోవుల అక్రమ రవాణ జరుగుతున్నట్లు తెలిస్తే డయల్ 100కు లేదా, గోరక్షకులు, గోస్వయం సేవక సంఘాల ప్రతినిధులను, నేరుగా పోలీసులను సంప్రదించి సమాచారం ఇవ్వవచ్చు.

ఆంధ్రజ్యోతి: బక్రీద్ రోజు మీరిచ్చే సూచనలు?

డీఎస్పీ: పండుగలను ఎలాంటి వివాదాలకు తావులేకుండా ప్రశాంత వాతావణంలో జరుపుకోవాలి. బక్రీద్ రోజున వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పడేయకూడదు. మున్సిపల్ అధికారులు అందించే బస్తాల్లో అందించి పరిసరాల పరిశుభ్రత పాటించాలి.

తేలికపాటి వానకే కుంగిన రోడ్డు

- పనుల్లో నాణ్యతకు తిలోదకాలు
- పట్టించుకోని అధికారులు


కొడంగల్-తాండూర్ మార్గంలో పగుళ్లు చూపిన రోడ్డు

కొడంగల్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): కొడంగల్ పరిధిలో రోడ్లు, కల్వర్టుల నిర్మాణానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు మంజూరు చేసింది. అయితే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల కురిసిన తేలిక పాటి వర్షాలకే రోడ్లు కుంగిపోతున్నాయంటే పనుల్లో ఏరకంగా పూర్తి చేశారో అర్థమవుతోందని పలువురు అంటున్నారు. మహబూబ్‌నగర్, చించోలి రోడ్డు పనులు నత్తనడకన కొనసాగడంతో పాటు చేసిన పనుల్లోనూ నాణ్యత పాటించడంలేదు. కొడంగల్ పట్టణ శివారులోని పెట్రోల్ బంకు నుంచి తాండూరు మార్గంలో బీటీ ప్లాంట్ వరకు బైపాస్ రోడ్డు పనులు నాసిరకంగా ఉండటంతో తేలిక పాటి వర్షానికి పగుళ్లు ఏర్పడుతున్నాయి. కల్వర్టుల వద్ద మట్టిని పూర్తిస్థాయిలో పూడ్చకపోవడం, దానిపైనే బీటీ వేయడంతో వర్షాలకు కొట్టుకుపోతోంది. రోడ్డు పనుల్లో జాప్యం కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడంతో నాసిరకంగా జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు


గౌరారంలో కంచె లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

దుద్యాల, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గౌరారం, సాగారం తండా, చిలుముల్‌మైలారం తదితర గ్రామాల్లో ప్రధాన రోడ్లకు పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణగా కంచె ఏర్పాటు చేయలేదు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మూగజీవాలు, అటుగా వెళ్లే చిన్నారులకు ప్రమాదం పొంచి ఉందని స్థానికులు వాపోతున్నారు. గౌరారంలో పాఠశాలకు సమీపంలో ప్రధాన రోడ్డు పక్కన ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. దాని చుట్టూ పిచ్చి మొక్కలు పెరగడంతో విద్యుత్ తీగలను చెట్ల కొమ్మలు తాకుతూ వేలాడుతున్నాయి. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.


విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు, చెట్లు

24,634

రాజీవ్ యువ వికాసానికి అర్హులు

(మూడో పేజీ తరువాయి)

లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఇందులో మైనార్టీ లబ్ధిదారులు 2,316 మంది, క్రిస్టియన్ మైనార్టీలు 1,099 మంది, వెనుకబడిన తరగతులకు చెందినవారు 7,799 మంది, ఈబీసీలు 5,618 మంది, ఎస్టీలు 1,594 మంది, ఎస్సీలు 6,208 మంది మొత్తం 24,634 మంది ఉన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎంపిక చేసిన మొత్తం నాలుగు కేటగిరీల లబ్ధిదారులకు రూ.401.236 కోట్లు బ్యాంక్ రుణాలు మంజూరు చేయనున్నారు. ఇందులో 86.238 కోట్లు లబ్ధిదారులు తిరిగి బ్యాంకులకు చెల్లించాల్సి ఉంటుంది. రూ.314.998 కోట్లు ప్రభుత్వం సబ్సిడీ కింద చెల్లించనుంది. నాలుగు కేటగిరీల్లో కేటగిరీ వన్ కింద 7,876 మంది, కేటగిరీ టు కింద 6,158 మంది, కేటగిరీ 3 కింద 5,247 మంది, కేటగిరీ 4 కింద 5,353 మందికి రుణాలు అందజేయనున్నారు.

కేటగిరీల వారీగా సబ్సిడీ

కేటగిరీ వన్ కింద ఎంపికైన వారికి రూ.50 వేలు రుణం మంజూరు చేస్తారు. వీరికి వంద శాతం సబ్సిడీ వర్తిస్తుంది. కేటగిరీ- 2 కింద ఎంపిక చేసిన వారికి రూ.లక్ష మంజూరు చేస్తారు. వీరికి 90 శాతం సబ్సిడీ వర్తిస్తుంది. కేటగిరీ- 3 కింద ఎంపిక చేసిన వారికి రూ.2 లక్షలు రుణం అందజేస్తారు. వీరికి 80శాతం సబ్సిడీ వర్తిస్తుంది. కేటగిరీ-4 కింద రూ.4 లక్షలు మంజూరు చేస్తారు. వీరికి 70 శాతం సబ్సిడీ వర్తిస్తుంది. లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం ప్రొసీడింగ్స్ అందజేయనున్నట్లు సమాచారం.

ఎమ్మెల్యే పరిశీలన తర్వాతే..

రూ.50వేలు, రూ.లక్ష రాయితీ రుణాలను మంజూరు చేసేందుకు ఎమ్మెల్యే పరిశీలనకు అధికారులు పంపనున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే పరిశీలన తదుపరి జాబితాలు కలెక్టర్, ఇన్‌చార్జి మంత్రి ఆమోదానికి జాబితాలు వెళ్తాయి. ఎమ్మెల్యే ఆమోదం తప్పనిసరి చేశారు.

పరిగి ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలి


మాట్లాడుతున్న మేడిపల్లి వెంకటయ్య

నవాబుపేట, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య కోరారు. ఆయన ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కష్టకాలంలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేశారన్నారు. పాలమూర్, రంగారెడ్డి ఎత్తిపోతల పథకం గురించి ఎన్నోసార్లు తన వాణిని వినిపించారన్నారు. మంత్రి పదవి ఇస్తే మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సామ వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గణపూరం ప్రసాద్, మహేందర్‌రెడ్డి, మల్లేశ్, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణను అలవర్చుకోవాలి

ధారూరు, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని శ్రీ సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర సమన్వయకర్త హరినాథ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కేరెల్లిలోని శ్రీ సత్యసాయి గ్రామీణ సార్వజనీక కేంద్రంలో ఆదివారం నిర్వహించిన బాల వికాస్ వేసవి శిక్షణ శిబిరం ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బాలవికాస్ శిక్షణ శిబిరాలతో క్రమశిక్షణ అలవడుతుందని, తల్లిదండ్రులు పిల్లలను ఈ శిక్షణ తరగతులకు పంపించాలని ఆయన సూచించారు. ఈ శిక్షణ తరగతులలో విద్యార్థులు యోగ, ధ్యానం, సంగీతం, తెలుగు చదవటం, రాయడం, గణితం మూలాలను నేర్చుకోవటం హర్షణీయమని ఆయన అన్నారు. అనంతరం శిక్షణలో నేర్చుకున్న అంశాలను విద్యార్థులు ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి సేవాసమితి బాధ్యులు వీరేశం, రామకృష్ణారెడ్డి, వీరేశం, ప్రేమ్‌కుమార్, అనంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు, సేవాదళ్ సభ్యులు, తల్లిదండ్రులు, బాలవికాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

నాటడం.. నరకడం..



వృక్ష సంపద పెంచేందుకు ప్రభుత్వం ఏటా మొక్కలు నాటుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం ఆ లక్ష్యం నెరవేరడం లేదు. చాలా చోట్ల మొక్కలు ఏపుగా పెరిగి విద్యుత్ తీగలకు అడ్డొస్తున్నాయనే కారణంతో నరికేస్తున్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2.30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేసి చెట్ల నరికివేత చేపట్టారు. దూరాలోచనతో మొక్కలు నాటితే ప్రజాధనం వృథా కాదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

- వికారాబాద్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి)

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు


కీసర: లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్‌లు అందజేస్తున్న అధికారులు, కాంగ్రెస్ శ్రేణులు

కీసర, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తుందని పార్టీ కీసర మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్‌రెడ్డి అన్నారు. ఈమేరకు ఇందిరమ్మ ఇళ్ల మంజురు అయిన వారికి ఆదివారం నాగారం, దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో ప్రొసీడింగ్‌లు అందజేశారు. ఈ మేరకు నాగారం మున్సిపల్ పరిధిలో 65, కీసరలో 32, చీర్యాల్‌లో 19, నర్సంపల్లి 5, తిమ్మాయిపల్లి 5, ప్రొసీడింగ్‌లను అందజేశారు.

పరిగి: అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తామని గడిసింగాపూర్ గ్రామ ప్రత్యేకాధికారి గోపాల్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు జి.వెంకటర్‌రాం అన్నారు. మండలంలోని గడిసింగాపూర్‌లో ఆదివారం ఇంటింటికి తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో పూర్తిగా ఇళ్లు లేనివారిని గుర్తించి వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. దశలవారీగా అందరికీ ఇళ్లు ఇప్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మాణిక్యం, పెంటారెడ్డి, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్, ఎండీ నాబి, రాంచరణ్‌లు పాల్గొన్నారు.


పరిగి: లబ్ధిదారులతో మాట్లాడుతున్న అధికారులు

రేపటి నుంచి భూభారతి రెవెన్యూ సదస్సులు

తాండూరు రూరల్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు రెవెన్యూ శాఖ అధికారులు భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సిద్ధమయ్యారు. తాండూరు మండలంలో ఈ సదస్సుల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తహసీల్దార్ తారాసింగ్ తెలిపారు. రెవెన్యూ సదస్సుల కోసం తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ ఆధ్వర్యంలో రెండు బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రేపటి(మంగళవారం) నుంచి 20వ తేదీ వరకు తాండూరు మండలం, పట్టణంలో రెవెన్యూ సదస్సులు ఉదయం 9 గంటల నుంచి జరుగుతాయని చెప్పారు. కొన్ని గ్రామాల్లో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం వరకు జరుగుతాయని తెలిపారు. రైతులు, నాయకులు పాల్గొని సమస్యలపై దరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు. 3న ఎల్మకన్నె, చంద్రవంచ, 4న గోనూరు, వీర్‌శెట్టిపల్లి, మాచనూరు, 5న బిజ్వార్, గౌతాపూర్, గోపన్‌పల్లి, బొంకూరు, 6న అల్లాపూర్, ఐనెల్లి, 9న చెనిగేష్‌పూర్, కోణాపూర్, ఉద్దండాపూర్, 10న చింతామణిపట్నం, ఖాంజాపూర్, 11న అంతారం, రాంపూర్, వీరారెడ్డిపల్లి, 12న బెల్కటూర్, కోటబాస్పల్లి, చిట్టిఘనాపూర్, 13న గుంతబాస్పల్లి, కొత్లాపూర్, మిట్టబాస్పల్లి, 16న సంగెంకలాన్, ఖాంజాపూర్, నారాయణపూర్, పర్వతాపూర్, 17న మల్కాపూర్, చెంగోల్, 18న జినుగుర్తి, సంకిరెడ్డిపల్లి, 19న కరన్‌కోట్, ఓగీపూర్, 20న తాండూరులోని సాయిపూర్, మల్‌రెడ్డిపల్లిలో ఈ సదస్సుల ఉంటాయని తహసీల్దార్ తారాసింగ్ పేర్కొన్నారు.

దౌల్తాబాద్: ఈనెల 3 నుంచి 18 వరకు దౌల్తాబాద్ మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ గాయత్రి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 3న గోకఫస్లాబాద్, చంద్రకల్, 4న కుప్పగిరి, నందారం, 5న మాటూర్, నాగసార్, 6న నీటూర్, తిర్మలాపూర్, నర్సాపూర్, 9న దేవరఫస్లాబాద్, కౌడీడ్, 10న సుల్తాన్‌పూర్, బాలంపేట్, 11న దౌల్తాబాద్, అంతారం, 12న ఇమ్డాపూర్, గుండెపల్లి, 13న అల్లాపూర్, తిమ్మారెడ్డిపల్లి, తిమ్మాయిపల్లి, 16న బిచ్చాల్, పోల్కంపల్లి, 17న సురయిపల్లి, ఈర్లపల్లి, సలీంపూర్, 18న యాంకి, చల్లాపూర్ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఉంటాయని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భూ సంబంధిత సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.

తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు ముస్తాబు

వికారాబాద్/తాండూరు రూరల్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా నేడు(సోమవారం) ప్రభుత్వ కార్యాలయాలన్నీ ముస్తాబయ్యాయి. వికారాబాద్, తాండూరులోని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. ఇందులో భాగంగా తాండూరు మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 8గంటలకు ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ జెండాను ఆవిష్కరించనున్నట్లు ఎంపీడీవో విశ్వప్రసాద్ తెలిపారు.


తాండూరులో ముస్తాబైన ఎంపీడీవో కార్యాలయం


విద్యుద్దీపాల వెలుగులో వికారాబాద్ తహసీల్దార్ కార్యాలయం


వికారాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం

ఆలయ నిర్మాణానికి విరాళం


విరాళం అందజేస్తున్న మధుకర్

మర్పల్లి, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దుర్గారెడ్డి ఆలయ నిర్మాణానికి మాజీ జడ్పీటీసీ మధుకర్ తన వంతుగా ఆదివారం రూ.25వేలు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలన్నారు. తద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మండల నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, నవీన్, మాజీ సర్పంచ్ మల్లన్న, గజ్జల శంకర్, రాజు, రాకేశ్, మచ్చేందర్, బంటు నందు, ప్రకాశ్, మాణిక్యం, లడ్డు, ఒగ్గు నర్సింహులు, శ్రీశైలం పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


మోమిన్‌పేట్: సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

మోమిన్‌పేట్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 2003-04 బ్యాచ్ పదో తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఏజేఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఒకరినొకరు ఆప్యాయం పలకరించుకుంటూ అప్పటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అప్పట్లో విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.


పూడూరు: ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

పూడూరు: మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 2003-4 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులంతా ఆదివారం జడ్పీహెచ్ఎస్ స్కూల్‌కు చేరుకున్నారు. ముందుగా వారి కుటుంబం, ఉద్యోగం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాము చదువుకున్న పాఠశాలలో తిరిగి కలుసుకున్న పూర్వవిద్యార్థులు సంతోషంగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించి వారి ఆశీర్వాదాలు పొందారు.

శ్రీవైష్ణవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా లక్ష్మీనర్సింహాచార్యులు


మాట్లాడుతున్న అంబారిపేట లక్ష్మీనర్సింహాచార్యులు

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): శ్రీ వైష్ణవ సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, ఎదులాబాద్‌కు చెందిన అంబారిపేట లక్ష్మీనర్సింహాచార్యులు ఎన్నికైయ్యారు. నగరంలో ఆదివారం జరిగిన శ్రీ వైష్ణవ సేవా సంఘం రాష్ట్ర ఎన్నికల్లో లక్ష్మీనర్సింహాచార్యుల ప్యానెల్ పూర్తి మెజార్టీతో విజయం సాధించింది. దీంతో ఆయన స్వగ్రామంలోని ఎదులాబాద్‌లో ఆనందోత్సవాల మధ్య సంబురాలు జరిపారు. ఆయన కుటుంబసభ్యులు, బంధువులు, నాయకులు, గ్రామస్తులు లక్ష్మీనర్సింహాచార్యులుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎదులాబాద్ శ్రీ వేణు గోపాలస్వామి ధర్మకర్తలు అంబారిపేట వంశస్తులు వరదరాజులు, రాంప్రసాద్, రామవాచార్యులు, శేషాచార్యులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలి


అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

ఘట్‌కేసర్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని అందించిన భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఫుట్‌బాల్ కోచ్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. ప్రబుద్ధ భారత్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అంబేద్కర్‌కు నివాళి కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎదులాబాద్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు మీసాల అరుణ్‌కుమార్, లలిత్, దాసు, నర్సింగరావు, రాందాస్, సత్యం, నాగరాజు, గంగారాం, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.